ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం | 2 | ఆగస్టు | 2025 | పేజీలు: 8



8

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆర్‌బివిఆర్‌ఆర్ డైరెక్టర్ అభిలాష్ బిస్తు



# ప్రభుత్వ స్థలాలపై బడాబాబుల నజర్..?

అదిలాబాద్ జిల్లా కేంద్రం దిన దినాన అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇక్కడి భూముల కు పెద్ద ఎత్తున డిమాండ్ పెరు గు తోంది. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్‌తో పాటు ఆదిలాబాద్ టు వయా ఆర్మూర్ మీదుగా పటాన్ చేరు వరకు రైల్వేలైన్ మంజూరు చేసింది అన్ని రంగాలలో అభివృద్ధికి ఆస్కారం ఉన్న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో భూములకు మంచి డిమాండ్ పెరిగింది. వందలాది, వేలాది కోట్ల రూపాయల ధరలు పలుకుతున్నాయి. అయితే ఇప్పుడే తక్కువ ధర ఉన్నప్పుడే భూములను దక్కిం చుకోవాలన్నా పట్టుదలతో బడాబాబులు పావులు కదుపు తున్నారు.

- మాయమవుతున్న 72 సర్వే నెంబర్ స్థలం
- అందరి కళ్ళు ఆ స్థలం పైనే
- శ్రీ సత్య సాయి విద్యా విహార్‌కు కేటాయించిన స్థలంపై ఉదాసీనత
- ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకో వడానికి అధికారుల వెనుకంజ
- శ్రీ సత్యసాయి విద్యా విహార్ పేరుతో సాయి విద్యాని కేతన్ కబ్జాలో భూమి
- సేవా ముసుగులో వ్యాపారం జరుగుతున్నా కన్నెత్తి చూడని అధికారులు
- అధికారుల వ్యవహారంపై అనుమానం

6



2

## ఆపరేషన్ ముస్కాన్ విజయ వంతం

- సమిష్టి కృషితోనే బాల కార్మికుల వ్యవస్థ జిల్లాలో పూర్తిగా నాశనం
- 93 మంది బాల కా ర్మికులకు విముక్తి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



2

## కలెక్టర్ రాజర్షి షాకు మరో అవార్డు

- రాష్ట్రస్థాయి సంపూర్ణత అభి యాన్ సన్మాని సమ్మారోహ్ అవార్డు కు ఎంపిక
- నేడు రాజ్ భవన్ లో గవర్నర్ చేతుల మీదుగా ప్రధానం

# ప్రజా పాలనలో పతి ఇంటికి సంక్షేమ పథకం

- ప్రజా ప్రభుత్వంపై ఎమ్మెల్యే అవాకులు చేవాకులు మానుకో వాలి
- నిధులు తెచ్చేది మేమే పథకా లు ఇచ్చేది మేమే
- మా కృషి వల్లే నియోజకవర్గా నికి నిధులు
- అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్స య్య



**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలోనే 10 సంవత్సరాల అభివృద్ధి బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిందని, కెసిఆర్ చేసిన ధ్వంసాన్ని పూడ్చగలిగామని జిల్లా గ్రంథాలయ సం స్థ చైర్మన్ మల్లె పూల నర్సయ్య అన్నారు. బోథ్ పట్టణ కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదిలాబాద్ జి ల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య మాట్లాడారు. పది సంవత్సరాలు అభివృద్ధికి దూరంగా ఉంచిన బిఆర్ఎస్ పార్టీ పాలన కంటే 18 నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన బాగుందని, నియోజకవర్గ ప్రజలు చెబు తున్నారని, ఎన్నడు లేని విధం గా ప్రజల అవసరాలు తీర్చే వి ధంగా పొలంబాట, సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఆర్ అండ్ బి, పం చాయతీరాజ్ శాఖ ఆధ్వర్యం లో బీటీ రోడ్లు, పోడు భూముల, ఆదివాసుల వ్యవసాయ స హకారంకై సోలార్ మోటార్ పంప్ సెట్ లు, ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, భూభారతి చట్టం, ఎస్సీ ఎస్టీ సభ్యుల ద్వారా నిధులు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీలకు పక్కాభ వనాలు మంజూరు చేస్తుందని, నియోజకవర్గానికి వచ్చే ప్రతి పైసా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దేనని, కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తామే తెచ్చామని డంబికాలు పలుకుతున్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని మండలాలను సమానం గా చూడటం లేదని కొన్ని మం డలాలపై వివక్ష చూపెడుతు న్నారని ఇకపై అన్ని గ్రామాలకు, అన్ని మండలాలకు సమ న్యాయం జరిగే విధంగా ప్రభు త్వ పథకాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్డు గంగారెడ్డి, బోత్ బ్లాక్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాం గ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బజార్హత్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాం డురంగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, నేరడిగొండ మం డల యువజన కాంగ్రెస్ అధ్య క్షులు హీర సింగ్, షేక్ అబూద్, సద్దాం, గాజుల అశోక్, కిషన్, సీనియర్ నాయకులు శివుడు, యూసుఫ్ పా ల్గొన్నారు.

# కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ తరలింపుపై ప్రభుత్వానికి నివేదిస్తాం



**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**

**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ హయత్ నగర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ ను హైదరాబాద్ నుండి నాగర్ కర్నూ ల్ జిల్లాలోని అచ్చంపేటకు తర లించడంపై ప్రభుత్వానికి ప్రజ ల విన్నపాన్ని నివేదిస్తామని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ – ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శుక్రవారం ఆదిమ గిరిజన కొలాం సేవ సంఘం ప్రతినిధు లు కొలాం, మన్నే, చెంచులు లలో ఇంటర్ చదువుతున్నవా రు దాదాపుగా 200 మంది హై దరాబాద్ హయత్ నగర్ కాలే జ్ ఆఫ్ ఎక్సలెన్సీలో హాలో చ దువుతూ అనేక రంగాలలో వి జయం సాధించారని, ఐఐటి, ఎన్ఐటి సీట్లు సాధించి 5 సంవత్సరాలనుండి పి.వి. టి.జి. విద్యార్థులు కైవసం చే సుకుంటున్నారని, ఈ కళాశాల ను అకస్మాత్తుగా హైదరాబాద్ నుండి నాగర్ కర్నూల్ జిల్లా లోని అచ్చంపేటకు తరలించిన ట్లయితే ఆదివాసి విద్యార్థుల కు మరో 150 కిలోమీటర్ల దూ రం భారం పెరుగుతుందని, వి ద్యార్థులకు, వారి తల్లి దద్రులకు కష్టంగా ఉంటుందని తెలుపుతూ ప్రాజెక్టు అధికారికి విన తిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్త మాట్లాడుతూ ఆది మ గిరిజన కొలాం సేవా సం ఘం ప్రతినిధులు అందించిన వినతి పత్రంపై గిరిజన సంక్షేమ కమిషనర్ తో మాట్లాడి ప్రభు త్వానికి నివేదిస్తామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కొడప సోనేరావు, మాడవి గోవిందరావు, టేకం లక్ష్మణ్, సిడాం అన్నిగా, మడా వి నాగరావు, మడావి కిషన్, టేకం భీమ్ రావు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి రేషన్ కార్డులు పంపిణీ

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి**



**నార్నూర్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న రేషన్ కార్డుల జారీలో ఆరులైన పేదవారికి అంధక పోయినట్లయితే ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ ప్రక్రియ నిరంతర ప్రక్రియని అర్హులైన వారు మళ్ళీ దరఖా స్తులు చేసుకోవాలని జిల్లా కలె క్టర్ రాజర్శి షా , ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి సూచించారు. మండలం కేంద్రంలో సుమన్ గార్డెన్ శుక్రవారం ఏర్పాటు చేసి న ఆహార భద్రత కార్ధులు పం పిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా, ఆసిఫాబాద్ నియోజక వర్గం శాసన సభ్యులు కోవా లక్ష్మి ముఖ్య అతిధులుగా పాల్గొని లబ్దిదారులకు 582 రేషన్ కార్డుల పత్రాలను అందజేశా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా, శాసన స భ్యులు కోవా లక్ష్మి డుతూ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అన్నారు. ఎవరైనా రేషన్ బి య్యాన్ని అమ్మితే చర్యలు తీ సుకోవడం జరుగుతుందని , ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఇస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య సబ్ కలెక్టర్ యువరాజ్ ట్రైని కలెక్టర్ సలోని డి ఆర్ డి ఓ రాథోడ్ రవీందర్ జెడ్పి సిఓ జితేందర్ రెడ్డి ఐసిడిఎస్ పిడి మిల్కా ఫాక్స్ చైర్మన్ ఆడే సురేష్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాసిం తాసిల్దార్ జాడే రాజలింగం ఎంపీడీవో గంగా సింగ్ ఏపిఎం రమేష్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కూల్చినా మళ్ళీ కట్టేసారు..

**సర్వే నెం 840లో ఓ చికెన్ సెంటర్ నిర్వాహకుడి నిర్వాకం**
**చూసి చూడనట్లుగా అధికారుల వ్యవహారం**



**చెన్నూరు,ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** చెన్నూరు మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు లేకుండా పోతుంది. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని సర్వే నెం 840లో ఏర్పాటు చేసిన ఓ షెడ్డును అక్రమ నిర్మాణంగా గుర్తించిన మున్సిపల్ అధికారులు గతంలో కూల్చివేయగా, పట్టణానికి చెందిన ఓ చికెన్ సెంటర్ నిర్వాహకుడు అధికారపార్టీ నేతల అండదండలతో కొద్ది రోజుల క్రితమే రాత్రికి రాత్రే మళ్ళీ నిర్మాణం చేపట్టగా స్థానికంగా విమర్శలకు తావిస్తోంది. సర్వే నెం 840లో ఇళ్ల నెంబర్లను ఇప్పటికే అధికారులు తొలగించగా, ఇంటి నెంబరు కూడా లేని చికెన్ సెంటర్ నిర్వాహకుడి షెడ్డును మాత్రం తొలగించకపోవడం షోచనీయమని, ఇప్పటికైనా సర్వే నెం 840లో అక్రమంగా నిర్మించిన షెడ్డును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన ఇంటర్ విద్యాధికారి జాదవ్ పరశురాం



**ఖానాపూర్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ను నిర్మల్ జిల్లా మాధ్యమిక విద్యా అధికారి జాదవ్ పరశురాం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కళాశాల తరగతి లో విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాల బోధన విషయాలను అడిగి తెలుసు కున్నారు విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలని, పాఠ్యాంశాలు ఎప్పటికప్పుడు చదవాలని సూచించారు. ఐఐటీ జేఈఈ ఈ పి సెట్ నీట్‌కు సంబంధించిన ఆన్లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి అడ్మిషన్‌లు పెంచాలని ఆదేశించారు కళాశాల వివిధ రికార్డులను పరిశీలించి కళాశాల నిర్వహణ తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆనందం కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# లక్కే రావు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఇంద్రవెల్లి మండలం తుమ్మాగూడ లో మాజీ ఐటిడిఏ చైర్మన్ కనక లక్కెరావు వర్ధంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మా భోజ్జు పటేల్ పాల్గొని ప్రగాఢ సానుభూతిని ప్రకటించి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు అదిలాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ నరేష్ జాదవ్ పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుద్ధ విహార్ పెండింగ్ పనుల ను త్వరితగతి పూర్తి చేస్తా

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్‌లోని బుద్ధ విహార్‌లో పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం కైలాస్ నగర్ లోని అశోక బుద్ధ విహార్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ముందుగా బౌద్ధ వంద నం సమర్పించారు. రూ:60 లక్షల నిధులు వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలి పారు. బౌద్ధ సమాజం పేదలకే కాకుండా మిగతా వారికి కూడా ఉపయోగపడే విధంగా మంచి కమ్యూనిటీ హాల్ ఉప యోగంలోకి రావాలని ఆకాం క్షించారు. అనేక సంవత్సరాలుగా బుద్ధ విహార్‌లో పెండింగ్లో లో అభివృద్ధి పనులు ఉన్నా యన్నారు. ఈ పనులు త్వర గా పూర్తయ్య విధంగా చూస్తా నని హామీ ఇచ్చారు.

## వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

### ఐటీడీఏ పీవోతో మొర పెట్టుకున్న వికలాంగులు



**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** వికలాంగులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని పలువురు వికలాంగులు విన్న వించారు. శుక్రవారం ఐటిడిఏ పీఓ కుష్బూ గుప్తా తన ఛాంబ ర్ లో కలిసి వికలాంగుల హ క్కుల చట్టం ప్రకారం అమలు చేయాలని విన్నవించారు. ప్రతి వికలాంగుడికి 35 కిలోల బి య్యం ఇవ్వాలని, 5% ఇందిర మ్మ ఇళు మంజూరు చేయాల ని, 165 రోజులు పనికల్పించా లని, వికలాంగులకు బ్యాక్ లా గ్ పోస్టులు ఇప్పించాలని, 10 0% సబ్సిడీ రుణాలు ఇప్పిం చాలని, ఐటిడిఏ నుంచి తమ కు ఎలాంటి రుణాలు అందడం లేదని, తమకు రుణాలు అందే విధంగా చూడాలని కోరారు. అ నంతరం ప్రాజెక్ట్ అధికారి ఖు ష్బూ గుప్త మాట్లాడుతూ పివి టి జి వికలాంగులు ఉన్నట్లయి తే వారికి ఇందిరమ్మ ఇళ్లు, ఉ పాధి కోసం ఏదైనా యూనిట్ మంజూరు చేయించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వి కలాంగుల సంఘం జిల్లా అధ్య క్షుడు ఎం నగేష్,గేడం జమున, జగతిరావు, బుచ్చన్న, సరోజ, ప్రియాంక తదితరులు పాల్గొ న్నారు.

## కేంద్ర మంత్రి జోగు గడ్కరీని కలిసిన ఆదిలాబాద్ ఎంపీ

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ శుక్రవారం కేం ద్ర రోడ్డు రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీని మర్యాద పూ ర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఢిల్లీలోని తన నివాసం లో మంత్రిని కలిసి ఆదిలాబా ద్ పార్లమెంట్ నియోజకవర్గం లోని రెండు జిల్లాలు, రెండు రాష్ట్రాలను కలుపుతూ రోడ్డు జాతీయ రహదారి 44 గుడిహ త్నూర్ నుండి ఆసిఫాబాద్ వర కు, అక్కడి నుండి మహారాష్ట్ర లోని గడ్చిరోలి జిల్లా అల్లపల్లి జాతీయ రహదారి 354 సి వర కు వయా ఇంద్రవెల్లి, ఉట్నూర్, జైనూర్, కెరమెరి,ఆసిఫాబాద్ , కాగజ్ నగర్, సిర్పూర్, కౌటాల, గూడెం, అల్లపల్లి వరకు గల రో డ్డును జాతీయ రహదారిగా మార్చాలని విన్నవించారు. ని యోజకవర్గంలోని కొన్ని రోడ్ల కు నిధులు కూడా ఇవ్వాలని కోరారు.

### అటవీ శాఖ అవుట్ సోర్సింగ్ బేస్ కాంప్

# అనిమల్ ట్రాకర్ ఉద్యోగుల సమస్యలు తీర్చాలి

### ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు వినతి

**ఖానాపూర్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తో పాటు ఖానాపూర్ నియోజకవర్గంలో అటవీ శాఖ లో అవుట్సోర్సింగ్ వ్యవస్థలో బేస్ క్యాంపు, అనిమల్ ట్రాకర్ గా కవాల్ టైగర్ రిజర్వ్డ్ లో విధులు నిర్వహిస్తున్నా తమ సమస్యలు తీర్చాలంటూ ఖానాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఒక పత్రిక ప్రకటనలో వినతిపత్రం సమర్పించారు ఎస్సీ ఎస్టీ బీసీ వెనుకబడిన కులానికి చెందిన పదవ తరగతి ఇంటర్, డిగ్రీ, చదువుకొని 24గంటలు విధులు నిర్వహిస్తూ అడవిని, వన్యప్రనులను రక్షిస్తూ రాత్రనక పగలనక ప్రాణా లను అడ్డుపెట్టుకొని స్మగ్లర్ల నుండి అడవిని వన్య మృగాలా మధ్య విదులను నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు భారతదేశనీకి ఆర్మీ జవాన్ దేశాన్ని రక్షిస్తున్నారో అదే విధంగా తెలంగాణ అడవులను కాపాడుతు న్నామన్నారు ప్రతి పనులలో ముందుండిపని చేస్తున్న, తమకు అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ గా భర్తీ చేయాలని కోరారు. నెల జీతము 19వెల 500 ఉంటే చేతుకు వచ్చే జీతము 10వెల 30 రూపాలు మాత్రమే ఇస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు అది కూడ నెల నెల కాకుండ 4,6,8 నెలకు ఇస్తార న్నారు మెష్ చార్జెస్ 3వెల 380 ఉంటే 2వెల 700 రూపాలు ఇస్తున్నారని అన్నారు రోజు రోజు ధరలు పెరుగుతున్న మెష్ చార్జెస్ తగ్గి స్తున్నారని గత ప్రభుత్వానికి ఎన్నో సార్లు సమస్యను వినపించామని ఎవరు పాటించుకోల ేదన్నారు అటవీ మంత్రిని సైతం కలిసామన్నారు అసెంబ్లీ సమావేశాలో మాయొక్క బాధను చెప్పించామని అచంపేట్ ఎ మ్మెల్యే, ఆదిలాబాద్ ఎ మ్మెల్యే లతో చర్చ జర్పించాము అయినా మమల్ని పాటించుకునే వారె లేరని. గత ప్రభుత్వం టైగర్ ను కాపాడటానికి 111 పోస్టు ప్రకటించింది. వాటిని టైగర్ ట్రాకర్స్ గా బర్తి చేస్తాము అని చెప్పారు ఆ పోస్టు లను పక్కనపెటేసారు వాటిని వెంటనే ప్రకటించి మమల్ని పోలీస్ వ్య వస్థలో హొమ్ గార్డ్ తరహా లో నోటిఫికేషన్ రిజర్వేషన్ కేటాయించాలి, గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ 2019లో రిక్విట్మెంట్ ఐనా బిట్ ఆఫీసర్స్ వాళ్లు జోనింగ్ ఐ నా వాళ్లకు అటవీ గురించి అవగాహనా లేకపోవడంవలన రెస్సెనింగ్ చేసి వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు , మాలాంటి చదువుకున్న వాళ్లను మేము గత 15 సం అడవిలో వుంటూ అటవీ గురించి పూర్తిగా అవగాహన వుంది మేము ట్రైబల్ కుటుం బానికి చెందిన వారి మన్నారు మాలాంటి బస్ క్యాంపు, అనిమల్ ట్రాకర్ వాళ్లను భర్తీ చేయాలనీ కోరుతున్నామని దయాతలచి మా యొక్క సమ సహ్యలను తమరైనా ప్రభుతనికి చేరేలా వినపించాలని కోరుకుంటున్నామని తెలంగాణ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కవ్వాల్ టైగర్ రిజర్వ్ అధ్యక్షులు నారపాక స్వామి కాలర్స్ నాగావత్ ఉపేందర్ లు కోరుతున్నారు.

# అభివృద్ధి పనులను నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలి

### మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీల అభివృద్ధికి నిరంతరం స్పష్టమైన ప్రణాళికతో కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కాల్యాలయంలో పారిశుద్ధ్యం, పన్నుల వసూలు, మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్లు, పట్టణ సుందరీకరణ, తదితర అంశాలపై మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అన్ని అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులను నిర్ణిత గడువ లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వాణిజ్య, వ్యాపార, ప్రకటనల, తదితర పన్నులు అన్నింటిని సకాలంలో వసూలు చేయాలన్నారు. వార్డుల్లో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. నీటి సరఫరాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పట్టణంలో కీలకమైన కూడళ్ళలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు అధికారులంతా సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధికి కృషి చేసిన అన్నా బాహు సాతె

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** తన రచనలతో సమాజాభివృ ద్ధికి కృషి చేసిన మహోన్నతమై న వ్యక్తి, సాహితివేత్త అన్నా బాహు సాటే అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం అన్న బాహు సాటే జయంతి సందర్భంగా ఆదిలా బాద్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అన్న బాహు సాటే జయంతి కార్యక్రమాన్ని ప్రభు త్వ అధికారికంగా నిర్వహించా లని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కో రారు. అదేవిధంగా ఆయనకు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా నన్నారు. అనంతరం మాంగ్ సమాజ్ సభ్యులు తమ సమ స్యలపై వినతి పత్రం సమర్పిం చగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హా మీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు భారతీ య జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.రౌడీయిజం చేస్తూ, బెదిరింపుల కు పాల్పడుతూ, మారనాయు ధాలతో పబ్లిక్ స్థలాలలో వి న్యాసాలు చేస్తూ, తీసిన వీడి యోలను సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ప్రజలను భ యభ్రాంతులకు గురి చేస్తూ, చ ట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పా ల్పడుతున్న షేక్ సలీం (30) ఏ కైంచి సలీం పై పిడి యాక్ట్ నమోదు చేసి అరెస్టు చేసి చం చల్ గూడా జైలుకు తరలించ డం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలి పారు. నిందితునిపై ఇదివరకే ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో పోలీస్ స్టేషన్ లో 8 కేసులలో ప్రధాన నిందితుడు గా ఉన్న విషయాన్ని గుర్తు చే శారు. ముఖ్యంగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో హత్య కేసు, రూరల్ పోలీస్ స్టేషన్ లో (6 కేసులు) మారణా యుధాలతో విన్యాసాలు చేస్తు ప్రజలను భయభ్రాంతులను గు రి చేస్తున్న కేసు, ఆటో డ్రైవర్ ని కిడ్నాప్ చేసి రూమ్ లో బం దించి బాధితుని బట్టలు విప్ప దీసి, మూకుమ్మడిగా దాడి చే సి వీడియోలు తీసి విచక్షణా రహితంగా కొట్టిన సందర్భంలో పలు కేసులు నమోదైన విష యాన్ని గుర్తు చేశారు. ము ఖ్యంగా సెటిల్మెంట్లు చేస్తూ ప్రజ లను భయభ్రాంతులకు గురి చే స్తూ వేధించిన సందర్భాలలో ఇతనిపై కేసు నమోదు అవ్వ డం జరిగిందన్నారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమాన మేనని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, తప్పు చేసి న వారిపై జిల్లా పోలీసు యం త్రాంగం కఠిన చర్యలతో పీడీ యాక్ట్ సైతం నమోదు చేయడా నికి వెనకాడ బోధని తెలిపారు. అదేవిధంగా వ్యవస్థీకృత నేరా లకు పాల్పడే వారిపై, రౌడీయి జం చేసే వారిపై గంజాయి స్మగ్ల ర్లు, అమ్మేవారిపై తగు చర్యల ను తీసుకుంటుందని తెలిపా రు. నిందితుడు షేక్ సలీం ఏ కైంచి సలీం 2019 సంవత్స రంలో హత్య కేసు 2025 సంవ త్సరం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఆమ్స్ యాక్ట్ కేసులు, రౌడీ యిజం కేసు నమోదు అయినా యని తెలిపారు. ప్రవర్తన మా ర్చుకొని రౌడీలు, వ్యవస్థీకృత నేరాలు చేసే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి పరిశీలించడం జరుగుతుందని,అదేవిధంగా నేరాలకు పాల్పడుతున్న వా రిపై పిడి యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతా యని హెచ్చరించారు. ఈ అరె స్ట లో ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్,రూరల్ ఎస్ఐ విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఉపాధ్యాయుల హాజరు నమోదు



**సిర్పూర్ టౌన్, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మం డలం వేంపల్లి గ్రామంలో ఉన్న వేంపల్లి గ్రామం లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ కం మండల విద్యాధికారి వేణుగోపాల్ రావు తను స్వయంగా (ఎఫ్ ఆర్ ఎస్) రిజిస్ట్రేషన్ చేసుకొని హాజరు నమోదు చేసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు రాష్ట్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఇక ముఖ గుర్తింపు చూపాల్సిం దేనని ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం(ఎఫ్ఆర్ ఎస్) హాజరు అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయంలో భాగంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డీఈఓలు, ఆయా ఎంఈఓలు, హెడ్మాస్టర్లను గురువారం ఆదేశించడంతో నేడు శుక్రవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలులో భాగంగా ఈరోజు తాను స్వయంగా వేంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో(ఎఫ్ ఆర్ ఎస్) రిజిస్ట్రే షన్ చేసుకుని హాజరు నమోదు చేసుకున్నానని ఎంఈఓ వేణుగోపాల్ రావు అన్నారు. అదేవిధంగా అన్నీ పాఠశాలలలో ఈరోజు నుండి తప్పని సరిగా ఉదయం పాఠశాల ప్రారంభించిన వెంటనే ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు ను (ఎఫ్ ఆర్ ఎస్) ద్వారా నమోదు చేయాలనీ మండల విద్యాధికారి వేణుగోపాల్ రావు తెలియజేసారు. ప్రాథమిక పాఠశాలలు,ప్రాథమికోన్న త,ఉన్నత పాఠశాలలు ఉదయం9నుండి సాయం త్రం4 గంటల వరకు విధు లు నిర్వహించాలని టీచర్లు ఉదయం నిర్దేశించి న సమయం కంటే ముందు గానే, సాయంత్రం విధులు ముగియక అంటే రోజుకు రెండుసార్లు ముఖగుర్తింపు హాజరు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాల యాల్లో డాష్ బోర్డులు ఏర్పాటు చేసి ఉపాధ్యా యుల అటెండెన్స్ ను పర్యవేక్షిస్తారని అన్నారు.

# వార్డెన్‌కి సన్మానం



**నార్నూర్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** మండలంలోని తడిహడపూన్నర్ ఆశ్రమ ఉన్నత పాటశాలల్లో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి విధులు నిర్వహిస్తున్న వర్ధన్ ఆడే ఆశిష్‌ని శుక్రవారం పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాథోడ్ బలిరామ్ సన్మానించి ఆశీర్వదించి విద్యార్థులతో అభినభావంతో ఉంటూ మంచి పేరు సంపాదించి మంచి హొదాలో ఉం డాలని ఆయన కోరారు. చిన్నవయసులో ఉద్యోగం సంపాదించి పాఠశా లల్లో విధులు నిర్వహిస్తున్న ఆశిష్‌ను అభినందించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు,పవర్ బలిరామ్, రాథోడ్ శ్రీనివాస్,కవనకోకిల బంకట్ లాల్, పవర్ విజయ్ కుమార్,సతీష్,పిడి,రవీందర్ సంజు, కంప్యూటర్ ఐసిటి మిలింద్, సిఆర్‌టిలు వసంత,దీపాక్షి, బోధ నేతల సిబ్బంది సురేష్,జంగ్,మాన్ సింగ్, తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## : మున్సిపల్ కమిషనర్



**ఆసిఫాబాద్, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనక్కాపూర్ వైఎస్ఆర్ నగర్ ఆర్ఆర్ కాలనీతో పాటు ఇతర వార్డులలో కూడా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్, మరియు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ కూలర్లలో ఉన్న నీటిని తొలగించడం, దోమల నివారణ మందులను స్ప్రే చేయించడం, నీరు ఆగి ఉన్న ప్రదేశాలలో ఆయిల్స్ బాల్ వేయించడం తోపాటు ప్రజలకు సీజనల్ వ్యాధులు వాటి నుంచి నివారణ, అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గజానంద్ మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా పడుతున్నందున ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి, డెంగ్యూ, మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి వినోద్ కుమార్, టీఎంసీ అరుణ,శానిటేషన్ ఇన్స్పెక్టర్ ధబ్బెట రాజు,వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఎక్కితే దేవుడే దిక్కు





- చిమ్మ చీకట్లో భట్టుపల్లి గ్రామం
- కనిపించని కాంతి
- వెలుగలేని వీధి దీపాలు

**కాగజ్ నగర్ రూరల్, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** బిక్కు బిక్కు మంటు భయంతో పయనిస్తున్న కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణ అతి సమీపాన ఉన్న భట్టుపల్లి గ్రామ ప్రజల జీవనం ముందే వర్షాకాలం ఎటునుంచి ఏ విష పురుగు వస్తుందో తెలియని పరిస్థితి ఎన్నో ఆశలతో ఎన్నో ఆశయాలతో ఉదయం నిద్ర లేవగానే వారి ఆశయాలకు అడ్డుగా నిలుస్తున్న గ్రామ రోడ్లు చక్కగా పనికి వెళదాం అని అనుకోగానే వారికి ఎదురయ్యే మొట్ట మొదటి సమస్య రోడ్డు అడుగు బయట పెడితే అంత బురద మయం ఎక్కడ బురదలో పడిపోతాం అన్న భయం అయిన ఎలాగో కష్టపడి పయనిస్తూ ముందుకు సాగుతూ వారి విధులకు వెళ్తున్నారు అలాగే మరల సాయంకాల చీకటి వేల ఇంటికి తిరిగు ప్రయాణం చేస్తూ వచ్చే సమయానికి గ్రామం అంతా చీకటి మయం అడుగు తీసి అడుగు వేస్తుంటే ఎక్కడ ఏ విషపు పురుగు వచ్చి కుడుతుందో ఇంటికి చేరుతామో లేదో అన్న భయంతో బిక్కు బిక్కు మంటు వెళ్లాల్సిన పరిస్థితి అందులో ఆ చీకటిలో గుంపులు గుంపులుగా వీధి కుక్కల స్వైర విహారం ఇటువంటి పరిస్థితుల్లో బ్రతుకుతున్న భట్టుపల్లి గ్రామ ప్రజలు ఇక ఈ బాధలు తట్టుకోలేక అధికారులకు తెలియ చెప్పే విధంగా ధర్నాలు చేపడితే బెదిరింపులతో భయభ్రాంతులకు గురిచేసే పరిస్తితి ఇది ఎక్కడో లేదు పట్టణానికి అతి సమీపంలో అనుకోని ఉన్న గ్రామ పరిస్థితి ఇకనైనా అధికారులు మమ్మల్ని గుర్తించి మాకు గ్రామానికి వెలుగులు నింపండి అని అక్కడి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 90 శాతం సబ్సిడీ కింద లబ్ధికి గిరిజనులు దరఖాస్తులు చేసుకోండి

## జిల్లా మత్సకార అధికారి జి రాజనర్సయ్య వెల్లడి

**ఖానాపూర్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా మత్స్యకార సహకార సంస్థ ద్వారా అర్హులైన గిరిజనులకు వివిధ పరికరాలను 90% సబ్సిడీ కింద అందజేయడం జరుగుతుందని జిల్లా అధికారి జి రాజ నరసయ్య కోరారు. ఈ పథకం ద్వారా పెంబి మండ లంలోని పెంబి దొందరి వాసుపల్లి కోసగుట్ట మందపల్లి గ్రామాలకు చెందిన గిరిజనులు ద్విచక్ర వాహనాలు కార్లు సైకిల్లు చెరువులో చేపల పెంపకం పడవలు ఆక్వా కల్చర్ ఇన్సులేటర్ వాహనాలు పలు పథకాలకు సంబంధించిన దాని పట్ల ఆసక్తి గల గిరిజనులు 15 రోజులలోపు జిల్లా మత్స్యకార కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని రాజ నరసయ్య కోరారు

# పార్డి (బి) లో సిఎఫ్ఎల్ అవగాహన



**ఆదిలాబాద్ టౌన్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** బేల సి ఎఫ్ ఎల్ ద్వారా నిర్వహించబడిన కార్యక్రమము సోమవారం సాత్నాల మండలంలోని పార్టీ బి గ్రామంలో జన్ సురక్ష క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇందులో ఆర్బిఐ ఏల్‌డిఓ రాములు, ఎల్‌డిఎం ఉప్పల్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ ఆశిష్, బీజేపీ సాత్నాల మండల కౌన్సిల్ పోతురాజ్ రమేష్, పార్డి బి గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎల్ డిఓ రాములు మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల అవగాహన, సూచనలు, సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 గురించి వివరించారు. సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ పియం ఎస్బిఐ పిఎంజిబివై మరియు అటల్ పెన్షన్ యోజన వివరణ,కేవైసీ యొక్క ముఖ్య ఉద్దేశాలు,అంక్లైమ్ డిపాజిట్స్ గురించి వివరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**బెల్లంపల్లి,ఆగస్టు 1(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం లో పేదలకు కార్పొరేటక వైద్య చికిత్స అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనికి పథకం వరంలా పని చేస్తుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వరంలో తాండూరు మండలం రాజీవ్ నగర్ చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కొత్తపల్లి మాజీ సర్పంచ్ సుభాష్ కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు అశోక్, కాంగ్రెస్ నాయకులు అంజయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఫంక్షన్ వర్టికల్స్‌లోని అన్ని విధులు చేయాలి

## మెన్‌తో సమానంగా విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలి : అబిలాష్ బిస్త్



**బెల్లంపల్లి, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** సిసిసి నస్పూర్ సింగరేణి కాన్ఫరెన్స్ హాల్ లో రామగుండం కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని డీసీపీ, ఏసీపీ, ఎస్ హెచ్ ఓ మరియు మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందితో సమావేశం గౌరవ శ్రీమతి అబిలాష్ బిస్త్, డైరెక్టర్, హైదరాబాద్, తెలంగాణ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం డీసీపీ/ ఏసీపీ/ ఎస్ ఎచ్ ఓ మరియు మహిళా పోలీసు సిబ్బందితో డ్యూటీలు, పోస్టింగ్‌లు, సెలవులు, పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీల గురించి, పని చేయు ప్రదేశం లో సమస్యలు, కుటుంబ తరుపున ఏవైనా సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. పోలీస్ డ్యూటీ లలో మెన్, విమెన్ విధులు అని వేరు వేరు లేవు అన్నారు. పోలీస్ శిక్షణ సమయంలో మెన్ తో సమానంగా శిక్షణ ఉంటుంది అక్కడ అందరు సమానంగా భావిస్తారు. క్షేత్ర స్థాయి డ్యూటీల విషయంలో అలా చేయడం లేదు అన్నారు. పోలీస్ స్టేషన్ లలో రిసెప్షన్, రికార్డు వర్క్, టెక్ టీమ్, ఇతర పోలీస్ స్టేషన్ లో విధులతో పాటు బయట డ్యూటీ లు కమ్యూనిటీ పోలిసింగ్ ప్రోగ్రాం, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్, పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, క్రైమ్ డ్యూటీలు, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, బందోబస్త్ డ్యూటీలు మెన్‌తో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎప్పుడు తప్పకుండ నీట్ టర్న్ అవుట్ మెయింటైన్ చేయాలి. పోలీస్ స్టేషన్ లో స్కూటీలు ఏర్పాటు చేయాలి, మహిళా సిబ్బందికి డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఐపిఎస్., మంచిర్యాల ఏసీపీ ఆర్‌ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి, మంచిర్యాల జోన్ సీఐ, ఇన్స్పెక్టర్, ఎస్ఐలు, మహిళ సబ్ ఇన్స్పెక్టర్‌లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాలపై బడాబాబుల నజర్..?

- మాయ మవుతున్న 72 సర్వే నెంబర్ స్థలం
- అందరి కళ్ళు ఆ స్థలం పైనే
- శ్రీ సత్య సాయి విద్యా విహార్ కు కేటాయించిన స్థలం పై ఉదాసీనత
- ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవడానికి అధికారుల వెనుకంజ
- శ్రీ సత్యసాయి విద్యా విహార్ పేరుతో సాయి విద్యాని కేతన్ కబ్జా లో భూమి
- సేవా ముసుగులో వ్యాపారం జరుగుతున్నా కన్నెత్తి చూడని అధికారులు
- అధికారుల వ్యవహారం పై అనుమానం



**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 1, (ప్రజాజ్యోతి):** అదిలాబాద్ జిల్లా కేంద్రం దిన దినాన అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇక్కడి భూముల కు పెద్ద ఎత్తున డిమాండ్ పెరు గు తోంది. ఈ మధ్యనే కేంద్ర ప్ర భుత్వం ఆదిలాబాద్ లో ఎయి ర్ పోర్ట్ తో పాటు ఆదిలాబాద్ టు వయా ఆర్మూర్ మీదుగా పటాన్ చేరు వరకు రైల్వేలైన్ మంజూరు చేసింది. పనులకు సైతం కదం తొక్కడంతో ఇక అదిలాబాద్ భూములపై పెద్ద నజర్ పడింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఫోర్ లైన్ జాతీ య రహదారి 44 ను పూర్తి చే సింది. దీనిని మళ్లీ కూడా సిక్స్ లైన్ జాతీయ రహదారిగా నిర్మాణం కొరకు పావులు కదుపుతోంది. స్థానిక నేతలు సైతం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ లు ఇటీవల పలుమార్లు కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాలు సమర్పిం చారు.అన్ని రంగాలలో అభివృ ద్ధికి ఆస్కారం ఉన్న ఆదిలాబా ద్ జిల్లా కేంద్రంలో భూములకు మంచి డిమాండ్ పెరిగింది. వందలాది, వేలాది కోట్ల రూపాయ ల ధరలు పలుకుతున్నాయి. అయితే ఇప్పుడే తక్కువ ధర ఉన్నప్పుడే భూములను దక్కిం చుకోవాలన్నా పట్టుదలతో బడాబాబులు పావులు కదుపు తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ స్థలాలపై దృష్టి సారించారు. ఎ క్కడ దొరికినా అక్కడ ప్రభుత్వ స్థలాన్ని వదిలేది లేదంటూ, తప్పకుండా దానిని ఎలాగూ ఆ ధీనంలోకి తీసుకోవాలనే పట్టు దలతో కదం తొక్కుతున్నారు. అధికారుల అండ దండలు తీ సుకొని ఆ విలువైన భూముల పై దృష్టి సారించారు. ఇదివరకే సేవా ముసుగులో, స్వచ్ఛంద సంస్థల ముసుగులో, పేదల ముసుగులో వందలాది ప్రభు త్వ భూములు అన్యా క్రాంత మయ్యాయి. అనేక మంది అ ధికారులు ప్రభుత్వ భూముల ను అప్పనంగా దారా దత్తం చే శారు. అందిన కాడికి దండు కొ ని, వారికి నచ్చిన రీతి లో పెద్ద మొత్తంలో ముడుపులు స్వీక రించి ప్రభుత్వ భూములను అ ధికారులు పంచిపెట్టారు. ఇం దులో భాగంగా ప్రస్తుతం వివా ద స్పదంగా ఉన్న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల మం డలం బట్టి సావర్గాం గ్రామ శి వారులో ఉన్న 72 సర్వే నంబ ర్ స్థలం పైనే అందరి కళ్ళు కేం ద్రీకృతమై ఉన్నాయి. ముఖ్యం గా పెద్దల కన్ను బాగా ఉంది. వందలాది ఎకరాల్లో ఉన్న ఈ సర్వే నంబర్ స్థలంను కొద్ది కొద్ది గా బడా బాబులు ఆక్రమించు కుంటున్నారు. ఇప్పటికే చాలా మంది చేతుల్లోకి వెళ్లింది. ఉన్న అతి కొద్ది స్థలంను సైతం నొక్కే సేందుకు ప్రయత్నాలు ముమ్మ రంగా సాగుతున్నాయి. ఈ స్థ లం స్వాధీనం కొరకు అనేక కు ట్రలు పన్నుతున్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఈ స్థలంను దశల వారిగా భూ బ కాసురు లు నొక్కేస్తునే ఉన్నారు. సొసై టీ ల పేరుతో అనేక మంది పెద్ద లు ఇందులో వందలాది ఎకరా ల స్థలంను తమ కబంద హస్తా ల్లోకి తీసుకున్నారు. అనేక మంది సొసైటీల పేరుతో, పేద రైతుల పేరుతో ప్రభుత్వంకు దరఖాస్తులు చేసుకుని, అధికారుల అండదండలుతో పట్టాలు చేసుకున్నారు. కొందరైతే ఈ స్థ లం మాదీ అంటూ ఇళ్లను సై తం నిర్మించుకున్నారు. గతం లో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసు కొచ్చిన ధరణి పోర్టల్ లో ఉన్న లోసుగులను ఆసరాగా చేసు కొని అధికారులకు అంతో ఇం తో ముట్ట జెప్పి నకిలీ పత్రాలు సృష్టించి, అధికారులను తప్పు దోవ పట్టించి తమ పేరు పై రిజి స్ట్రేషన్ చేసుకున్నారు. మరికొం దరు సొసైటీల పేరుతో ప్రభు త్వం నుంచి ఆ స్థలం ను అతి తక్కువ ధరకు తీసుకుని అధి కారులను బుకాయించి పట్టా లు చేసుకొని ఇళ్ల స్థలాలు గా మార్చి విక్రయిస్తున్నారు. ప్రస్తు తం ఈ స్థలంకు అదిక డిమాం డ్ ఉంది. ప్రభుత్వం అనేక ప్ర భుత్వ కార్యాలయాలను ఈ స్థలంలోని నిర్మిస్తోంది. ప్రస్తుతం నూతన కలెక్టరేట్ భవనం కూ డా ఈ స్థలంలోనే నిర్మిత మవు తోంది. ఇందులో దాదాపు 25 లక్షల నుంచి 50 లక్షల కు ఒక ప్లాటు చొప్పున విక్రయిస్తున్నా రు. అయితే ఈ స్థలంకు అధిక డి మాండ్ ఉండడంతో పెద్దల కన్ను పడింది. ఈ భూములు కోట్లాది రూపాయల, విలువ ప లుకుతున్నాయి. చాలా మంది పెద్దలు ఈ భూమి పై నజర్ పె ట్టారు. దీనిని ఎలాగూ తమ క బందహస్తాల్లోకి తీసుకోవాలని పోటీ పడుతున్నారు. ఇది వర కే అనేక మంది ఈ స్థలం పై న కిలీ పత్రాలు సృష్టించి రిజి స్ట్రే షన్ చేసుకున్న ఘటనలు కూ డా కొన్ని వెలుగులోకి వ చ్చా యి. కొందరు నాయకులు కటక టాల పాలుకూడా అయ్యారు. మరి కొందరు ఇందులో పట్టా లు చేసుకున్న నకిలీలు కోర్టు స్టే లతో కొనసాగుతున్నారు.

## పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్య సాయి సేవాసమితికి కేటాయిం చిన స్థలంపై కన్ను

శ్రీ శ్రీ భగవాన్ పుట్టపర్తి సత్య సాయి సేవా సమితి వారు సత్యసాయి ఆర్గనైజేషన్ పేరుతో విద్యా సంస్థను నెల కొల్పేందు కు ప్రభుత్వానికి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నారు. 1996 లో అప్పటి కలెక్టర్ కు ఆ సేవా సమితి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ ప్రముఖ వైద్యుడు ఆ సేవా సమితి కి అ ధ్యక్షుడి హెూదాలో ప్రభుత్వాని కి విద్యావిహార్ నెల కొల్పడాని కి దరఖాస్తు చేశారు. అయితే ప్రభుత్వం బట్టి సావర్ గాం శి వారులోని 72 సర్వే నంబర్ లో 13.31 ఎకరముల స్థలమును సత్యసాయి ఆర్గనైజేషన్ వారికి విద్యా సంస్థను నెలకొల్పేందు కు ప్రభుత్వం కేటాయించింది. దాదాపు 40 నుంచి 50 ఎకరా లు స్థలం అవసరమని వారు దరఖాస్తు చేసుకోగా అందులో నుండి కేవలం13.31ఎకరము లు మాత్రమే ప్రభుత్వం కేటా యించింది. అది కూడా పలు షరుతులు,నిబంధనలు వి ధిం చి ఆ భామిని కేటాయించింది. 50 శాతం మంది పేదలకు ఇం దులో ఉచిత విద్యను అందిం చాలని, అన్ని వసతులతో కూ డిన పక్కా భవనాన్ని నిర్మించా లని, దీనికి పదివేల రూపాయ లు చొప్పున ఎకరాని కి ప్రభు త్వంకు చెల్లించాలని, నిబంధ నలు విధించి కాల పరిమితిని సూచిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు లు జారీ చేసింది. దీంతో సత్య సాయి అర్గనైజేషన్ అనే సంస్థ ను ఏర్పాటు చేసి దానికి స్థానిక ఓ ప్రముఖ వైద్యుడు డాక్టర్ ప్ర కాష్ చైర్మన్ గా సత్యసాయి వి ద్యా విహార్ పేరుతో ఒక ట్రస్ట్ ని ఏర్పాటు చేశారు. అయితే ఆ ట్రస్టు ముసుగు లో అతి చాక చక్యంగా వ్యవహరించి ఆ ప్ర ముఖ వైద్యుడు 1997 ఫిబ్రవ రి 4 న తన కుటుంబ సభ్యుల తో కూడిన శ్రీ సత్యసాయి వి ద్యా విహార్ పేరు తో ట్రస్టును ఏర్పాటు చేశారు. అంతే కాదు ప్రభుత్వం విధించిన నిబంధన ను అనుసరించి రూ 10వేల చొ ప్పున ఎకరానికి చాలాన్ రూపంలో ప్రభుత్వానికి చెల్లిం చారు.మొత్తం 1, 37, 750 వే ల రూపాయలను ప్ర భుత్వాని కి చాలానా రూపంలో చెల్లించా రు. దీంతో అప్పటి జిల్లా కలెక్ట ర్ 13. 31 ఎకరాలు స్థలంను సత్యసాయి ఆర్గనై జేషన్ సంస్థ కు కేటాయించారు.1999 జులై 31న పదివేల రూపాయల ఎక రానికి చొప్పున ఎడ్యుకేషన్ ఇ న్స్టిట్యూట్ ఫర్ సత్యసాయి విద్యా విహార ఆర్గ నైజేషన్ కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే శ్రీసత్యసాయి సేవాసమితి

# బెడిసి కొట్టిన నేతల ప్రయత్నాలు



బట్టిసావర్ గాం శివారం లోని 72 సర్వే నంబర్ లో ఉన్న శ్రీ సత్య సాయి విద్యా విహార్ కు కేటాయించిన 13. 31 ఎక రా లు స్థలంను నొక్కేసేందుకు అ నేక మంది నేతలు ప్రయత్నా లు ముమ్మరం చేశారు. ఈ స్థ లం నుంచి జాతీయ రహదారి 44 నిర్మాణ పనులు జరగడం తో అందులో కొద్దిగా స్థలం జా తీయ రహదారికి వెళ్ళింది. ప్ర స్తుతం అక్కడ మిగిలింది 13 ఎకరాలు మాత్రమే. ఈ స్థలం ను నొక్కేయడానికి అనేక మం ది నేతలు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ స్థలం నుండి జాతీయ రహ దారి నిర్మాణం కావడం వల్ల ప్రస్తుతం ఆ స్థలం ధర కోట్లాది రూపాయలు పలుకు తుంది. నేతలు చేసిన ఆ ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. గతంలో మం త్రిగా కొనసాగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిలు కూరి రామ చంద్రారెడ్డి ఈ స్థ లంను ఎట్టి పరిస్థితుల్లో తన అధీనంలోకి తీసుకోవాలని తీ ప్రయత్నాలు జరిపినట్లు ఆ పై విఫలమైనట్లు తెలిసింది. ఆ తర్వాత వచ్చిన ఎమ్మెల్యే వా మన్ రెడ్డి, ఆ తర్వాత వచ్చిన జోగు రామన్నల కన్ను కూడా ఈ స్థలం పై పడ్డట్లు తెలిసింది. వారు తమ ఆధీనంలోకి తీసుకోవడానికి అనేక ప్రయత్నాలు జరిపారు. అయినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదు. అ యితే ప్రస్తుతం కొందరు బిజెపి నాయకులు కూడా ఈ స్థలం ను నొక్కేయడానికి ప్రయత్నా లు చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల ఒక బీజేపీ నాయకుడు ఈ స్థలము ను తన ఆధీనంలోకి తీసుకోవ డానికి నకిలీ ధ్రువపత్రాలు సృ ష్టించి స్థలమును కబ్జా చేసేం దుకు ప్రయత్నాలు జరిపినట్లు సమాచారం. పలుగు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ ల నా యకులతోపాటు పలువురు ప్ర ముఖ వ్యాపారులు కూడా ఈ స్థలంను నొక్కేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఆర్గనై జేషన్ ఆది లాబాద్ చైర్మన్ గా కొనసాగు తున్న డాక్టర్ ప్రకాష్ 16- 2- 19 99 లో మళ్లీ దరఖాస్తు చేసుకో గా అప్పటి ప్రభుత్వం జీవో ఎం ఎ స్ 602 ప్రకారం తేదీ 31-7 -1999లో 13.31 ఎకరాల స్థ లంను పదివేల రూపాయలకు ఎకరానికి చొప్పున పలు నిబం ధనలు ప్రకారం కేటాయిం చిం ది. సత్యసాయి సేవా సమితి ఆర్గనైజేషన్ కు 13.31 ఎక రా లు స్థలం కేటాయిస్తూ అధి కా రులు ఉత్తర్వులు జారీచేశారు. అయితే పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితికి ఎ లాంటి సంబంధం లేని శ్రీ సత్య సాయి విద్యాని కేతన్ పేరుతో ప్రముఖ వైద్యుడు ఆ స్థలం ను రిజిస్ట్రేషన్ చేయించుకున్నార ని, ఆస్థలంను సత్యసాయి వి ద్యా విహార్ కు అప్పగించాల ని 2011లో అప్పటి కలెక్టర్ తో పాటు రాష్ట్ర రెవెన్యూ కమిష నర్ కు సైతం ఫిర్యాదులు చేశా రు. అప్పటికి ఆ పాఠశాలకు సంబంధించిన భవనాన్ని నిర్మించలేకపోయారు. దీంతో ప్ర భుత్వం రెండు నెలలు గడువు విధించింది. ఆ గడువులోపు బిల్డింగ్ నిర్మించక పోవడం వల్ల ప్రభుత్వం నోటీసులు జారీ చే సింది. దీంతో చక చక అక్కడ బిల్డింగ్ నిర్మాణం చేపట్టారు. కా నీ నిబంధనల మేరకు 50 శా తం మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే నిబంధనను పాటించలేదు. దీంతో ట్రస్ట్ కు చెందిన కొందరు మళ్లీ ప్రభుత్వానికి ఫిర్యాదు చే శారు. ఆ స్థలం శ్రీ సత్యసాయి విద్యా విహారకు చెందిందని, అ యితే ప్రముఖ వైద్యుడు తన కుటుంబ సభ్యులపై రిజిస్ట్రేష న్ చేయించుకున్నారని దానిని తాను ఆక్రమించుకునే కుట్రలో ఉన్నారని, ప్రభుత్వం విధించి న నిబంధనలు ఏమాత్రం పా టించడం లేదని రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీం తో విచారణ జరిపిన అధి కా రులు రాష్ట్ర రెవెన్యూ శాఖ నుంచి ఆ భూమిని ప్రభుత్వం సత్యసాయి విద్యాని కేతన్ పేరిట చేసుకున్న రిజిస్ట్రేషన్ ను రద్దు చేస్తూ తమ ఆధీనం లోకి తీసుకోవాలని కలెక్టర్ కు, సీసీ ఎల్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రభుత్వం ఆ భూమిని ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నాలు కావడం తో అప్పుడే సత్యసాయి విద్యా వి హార్ కు కేటాయించిన స్థలం లో సత్యసాయి విద్యాని కేతన్ పే రుతో ఒక పాఠశాల భవనం ను నిర్మించారు. శ్రీ సత్యసాయి విద్యా విహార్ కు కేటాయించిన స్థలమును ప్రముఖ వైద్యుడు పేరు మార్పు చేసి విద్యాని కేత న్ గా అధికారులను తప్పు దో వ పట్టించి రిజిస్ట్రేషన్ చేయిం చుకుని పాఠశాల నిర్మించారని ఆ ప్రముఖ వైద్యునికి ప్రస్తుతం అందులో నిర్మించిన పాఠశాల కు, శ్రీ సత్య సాయి విద్యావిహా ర్ కు ఎలాంటి సంబంధం లేద ని, దానిని వెంటనే ప్రభుత్వం తన కస్టడీ లోకి తీసుకొని స త్యసాయి విద్యావిహార్ కు అ ప్పగించాలని, సిసిఎల్ కు అ ప్పట్లో వినతి పత్రం సమర్పిం చారు. ఈ మేరకు ప్రభుత్వం వి చారణ జరిపి జుమ్మా పత్రిక ద్వారా 2-1- 2014 లో ఆస్థలం ను తమ ఆధీనంలోకి తీసుకుం ది. ప్రభుత్వం ఆధీనంలో తీసు కున్న దృష్ట్యా సత్యసాయి వి ద్యాని కేతన్ ను నెలకొల్పిన ప్ర ముఖ వైద్యుడు డాక్టర్ ప్రకాష్ దాని పై హైకోర్టు నుండి స్టేటీసు క వచ్చి ఆ పాఠశాలను ఇ త రులకు అద్దెకు ఇచ్చారు. మొ దట ప్రభుత్వం సొంత లాభాపేక్షకు ఆ స్థలం వాడుకో రాద ని, కేవలం సేవ కోసం వాడుకో వాలని, 50 % విద్యార్థులకు ఉచిత విద్య ను అందించాల ని, తదితర నిబంధనలు విధిం చి ఆ స్థలము ను కేటాయించిం ది. అయినప్పటికీ ఆ స్థలంను వ్యాపారానికి ఉపయోగించడం కలకలం రేపుతోంది. ప్రముఖ ఓ రాజకీయ నాయకుడు ఈ పాఠశాలను ఆ ప్రముఖ వైద్యు ని వద్ద అద్దెకు తీసుకొని కొన సాగిస్తున్నారు. ఈ స్థలంను సొంతం చేసుకోవ డానికి అనేక ప్రయత్నాలు చేసి నప్పటికీ ఆయన ప్రయత్నాలు బెడిసి కొ ట్టాయి. సత్యసాయి విద్యాని కేతన్ ను వెంటనే ఖాళీ చేయా లని, ప్రభుత్వం ఈ స్థలమును తమ ఆధీనంలోకి తీసుకుందని పేర్కొంటూ దాని కి 2020లో మావల మండలం ఎమ్మార్వో ఆ పాఠశాల యజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. అయి నప్పటికీ ప్రభుత్వం ఆ స్థలంను తమ కస్టడీలోకి ఇంతవరకు తీసుకోలేక పోయింది. ప్రస్తుతం ఆ పాఠశాలను ఇతరులు అద్దె కు తీసుకొని కొన సాగిస్తున్నా రు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ స్థలమును తమ ఆధీనంలోకి తీ సుకొని ఇతర ప్రభుత్వ కా ర్యాలయాలకు కానీ, కళాశా లలకు కానీ కేటాయించాలని స్థాని కులు కోరుతున్నారు.

### ప్రభుత్వ స్థలం లేక వెనక్కి మళ్ళిన ప్రభుత్వ కళాశాలలు

అన్ని రంగాలలో అభివృద్ధి చెం దుతున్న ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలో నెలకొల్పేందుకు ప్ర భు త్వం పలు కళాశాల లను మంజూరు చేసింది. అ యితే ఇక్కడ ప్రభుత్వ స్థలం లేకపోవ డం వల్ల అవి వెనక్కి మళ్ళీ పో తున్నాయి. ఇదివరకే జేఎన్టీ యూ ఇంజనీరింగ్ కళాశాల, గిరిజన యూనివర్సిటీ కళాశా లలు మరికొన్ని యూనివర్సిటీ లు వెనక్కి మళ్ళీ పోయాయి. ఇలా మరికొన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా వెనక్కి మళ్ళీ పోయినట్టు తెలుస్తోంది. ప్రభు త్వం సలాలు కేటాయిస్తే అనేక పరిశ్రమలు కూడా వచ్చే అవ కాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఇటీవలే ఎయిర్ పోర్టును సై తం ఆదిలాబాద్ లో మంజూ రు చేసింది. అదిలాబాద్ నుం డి వయా ఆర్మూర్ మీదు గా పటాన్ చేరు వరకు రైలు మా ర్గం మంజూరు చేసింది. దాని పనులు కూడా త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశాలు కని పిస్తున్నాయి. దీనితో ఈ పను లు ప్రారంభమైతే అదిలాబాద్ భూములకు మరింత డిమాం డ్ పెరిగే అవకాశం ఉంది. అనే క పరిశ్రమలు వచ్చే అవకాశా లు ఉన్నాయి. అయితే ప్రభు త్వ స్థలాలను కబ్జా చేసుకునేం దుకు అనేకమంది తీవ్ర ప్రయ త్నాలు జరుపుతున్నారు. అద్దె రూపంలో తమ ధినంలోకి తీ సుకొని నకిలీ పత్రాలు సృష్టించి వాటిని రిజిస్ట్రేషన్ చేసుకునేం దుకు విశ్వ ప్రయత్నాలు చేస్తు న్నారు. అద్దె రూపంలో తీసుకొ ని వాటిని నొక్కేసేందుకు ప్ర యత్నిస్తున్నారు.

### కన్నెత్తి చూడని అధికారులు

ప్రభుత్వ భూమిని అతి తక్కు వ ధరకు కేటాయించి చేతులు దులుపుకున్న అధికారులు ఇ ప్పుడు అటువైపు కన్నెత్తి కూ డా చూడడం లేదు. ఈ స్థలంపై అనేకమార్లు ఫిర్యాదులు వెళ్లి నప్పటికీ ఇప్పటివరకు అటు వైపు చర్యలు తీసుకున్న దాఖ లాలు కనిపించడం లేదు. 72 సర్వే నంబర్లు దాదాపు 13 ఎక రాల స్థలం అన్యాక్రాంత మవు తున్నప్పటికీ దానిని అధి కారు లు ఏమాత్రం పట్టించుకోక పో వడం పట్ల అనుమానాలు వ్య క్తం అవుతున్నాయి. కోట్లాది రూపాయలు విలువ గలిగిన ఆ స్థలం ను కొందరు భూ బకా సురులు కబ్జా చేసుకునే ప్రయ త్నాలు జరుపుతున్నా ప్రభు త్వం దానిని ఆధీనంలోకి తీసు కోకుండా అధికారులు ఉధాసీ నత ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం ఆ స్థలం ప్రైవేట్ వ్యక్తుల చేతి లోనే ఉంది. దానిని ఎలాగూ క బ్జా చేసుకునే కుట్రలు జరుగు తూనే ఉన్నాయి. దర్జాగా అం దులో భవనం నిర్మించి ఓ ప్రైవేటు పాఠశాలను కొనసాగి స్తున్నారు.

### ముఖ్యమంత్రి వద్దకు వెళ్లేందుకు యత్నం

శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితి కి కేటాయించిన స్థల మును కొందరు బడా బాబులు ఆక్రమించు కొనేందుకు కుట్రలు చేస్తున్నారని, వెంటనే ప్రభు త్వం ఆ స్థలం ను తమ ఆధీ నంలోకి తీసుకుని శ్రీ సత్యసా యి విద్యావిహార్ కు అప్పగిం చాలని కోరేందుకు కొందరు స్థా నిక నాయకులు ముఖ్యమంత్రి వద్దకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. లేదా ప్రభుత్వమే ఏదేని యునివర్సిటీ, లేదా సే వా కేంద్రం నిర్మించాలని కోరేం దుకు ముఖ్యమంత్రి ని కలిసి విన్నవించేందుకు సిద్ధ మవుతు న్నారు.

## పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాల

# నిజ ధ్రువపత్రాలను సమర్పించాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- 51 వాహన యజమానులు తి రిగి తీసుకు వెళ్లడానికి అవకాశం
- వివిధ కేసుల్లో స్వాధీనం చేసు కున్న వాహనాల ధ్రువపత్రాలను సమర్పించుటకు ఆరు నెల ల గడువు
- వాహనాల వివరాలను అధికా రిక ఫేస్బుక్, ఇన్ స్టాగ్రామ్ ఖాతాల్లో నిక్షిప్తం




**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ కార్యాలయాలలో వివిధ నేరా లకు సంబంధించినవి,దొరికిన వాహనాలు కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలు 51 వాహనాలు యజమానులు తి రిగి తీసుకెళ్లడానికి ఆరు నెలల అవకాశం కల్పిస్తూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఉత్త ర్వులు జారీ చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ కార్యాల యం నుండి ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ప్రజలందరూ గమనించాలని, జిల్లాలోని 21 పోలీస్ స్టేషన్ ల పరిధిలో పో లీసుల ఆధీనంలో ఉన్న వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్నవి, గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్ళినవి, కొన్ని నెలలు గా పోలీస్ స్టేషన్ లో పేరుకుపో వడంతో ఉన్నతాధికారుల ఆదే శం మేరకు 51 వాహనాలను గుర్తించడం జరిగిందని, ఆ వా హనాలను సరైన ధ్రువపత్రాల ను సమర్పించడానికి ఆరు నె లలు అనగా 2026 సంవత్స రం జనవరి వరకు ఈ అవకా శం అందుబాటులో ఉంటుంద ని, యజమానులు పోలీసు హె డ్ క్వార్టర్స్ లో సరైన ధ్రువప త్రాలు సమర్పించి వాహనాల ను తీసుకువెళ్లవచ్చని తెలిపా రు. వాహనాల వివరాలు అన గా వాహన నంబర్లు, ఇంజన్ నెంబర్లు, తెలుసుకోవడానికి జిల్లా పోలీస్ అధికారిక సోషల్ మీడియా, ఎస్ పి ఆదిలాబాద్ పేరుతో ఉన్న ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ ఖాతాలలో పొందు పరచడం జరిగిందని తెలిపా రు. ఆరోనెల గడవు అనంత రం స్థానిక పోలీస్ హెడ్ క్వార్ట ర్స్ లో మిగిలిన వాహనాలకు బహిరంగ వేలం ద్వారా విక్ర యించనున్నట్లు తెలిపారు. ఎ లాంటి సందేహాల కైనా రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి మురళి 871265 9962 నెంబర్ కు సంప్రదించా లని తెలిపారు.

# బొమ్మరిల్లు కాలనీలో వనమహోత్సవం

### ఒకే రోజు 150 మొక్కలు నాటిన స్థానికులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** నిర్మల్ పట్టణ కేంద్రంలోని బొమ్మరిల్లు కాలనీలో వనమహోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానికులు పలు రకాల మొక్కలను నాటారు. కాలనీ అధ్యక్షుడు పోచయ్య నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థి రిదాన్ సాయి, భూషణ్, రవీందర్ రెడ్డి, సంపత్ కుమారులు తదితరులు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 150 మొక్కలు నాటారు. కాలనీలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం సాగింది.

# నాణ్యమైన మొహువా లడ్డు లు అందించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు కోవ లక్ష్మి



**నార్నూర్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** మండలంలోని ఖైర్దత్వట గ్రామంలో ఏర్పాటు చేసిన మొహువా లడ్డు తయారీ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కింద రూ. 6 లక్షల గ్రాంట్ ద్వారా మొహువా లడ్డు మిషన్, పుల్వరైజర్ మిషన్, తుకడా మిషన్, డఫ్ మిషన్ లాంటి మిషనరీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ మిషనరీల సాయంతో రుచికరమైన, నాణ్యమైన లడ్డులను తయారు చేసి కేజీబీవీ హాస్టల్స్, ఇతర ప్రభుత్వ హాస్టల్స్ మరియు మార్కెట్‌లకు సరఫరా చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ, "గిరిజనులు తయారు చేస్తున్న మొహువా లడ్డులు ఎంతో రుచికరంగా ఉన్నాయని , ఆరోగ్య పరిరక్షణకు అనుగుణంగా, నాణ్యమైన ప్రమాణాలతో లడ్డులను తయారు చేయాలి," అని సూచించారు. లడ్డులు తయారు చేసే ఉత్పత్తిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, డి ఆర్ డి ఓ రాథోడ్ రవీందర్, జడ్పిసిఓ జితేందర్ రెడ్డి, ఏపిడి గోవింద్ రావు, తాసిల్దార్ రాజలింగు, ఎంపీడీవో గంగాసింగ్, ఏపీఎం మైస్ రమేష్, మొహువా లడ్డు యూనిట్ సభ్యులు మాదవి తదితరులు ఉన్నారు.



# ఖానాపూర్ ఎంపీడీవో గా రమాకాంత్

**ఖానాపూర్ ఆగస్టు 1( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా రమాకాంత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేసిన సునీతను పెంబి ఎంపీడీవో బదిలీ చేసి అక్కడ ఎంపీడీవో ను ఇక్కడ నియమించినట్లు తెలిసింది ఈ సందర్భంగా ఎంపీఓ చిక్యాల రత్నాకర్ రావు తో పాటు మండల కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది కొత్త ఎంపీడీవోను సన్మానించి స్వాగతించారు



# రౌడీయిజానికి పాల్పడుతున్న వ్యక్తిపై పిడి యాక్ట్

- **డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**
- **నిందితుడు షేక్ సలీం ఏ క్రైంచి సలీం (బంగారిగూడ) అరెస్టు, చంచలగూడ జైలుకు తర లింపు**
- **షేక్ సలీం ఏ క్రైంచి సలీం పై హ త్య, రౌడీయిజం, కిడ్నాప్, బెది రింపుల కేసులలో ప్రధాన నిం దితుడు**
- **ఆదిలాబాద్ వన్ టౌన్, రూర ల్, మావల పోలీస్ స్టేషన్ లో ఇతనిపై 8 కేసులు నమోదు**
- **పదేపదే వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఏర్పాటు, పిడి యాక్ట్ నమోదు**



గంజాయి తరలిస్తూ, వ్యాపా రం చేస్తూ ఉన్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 1 (ప్రజాజ్యోతి): రౌడీయిజం చేస్తూ, బెదిరింపుల కు పాల్పడుతూ, మారనాయు ధాలతో పబ్లిక్ స్థలాలలో వి న్యాసాలు చేస్తూ, తీసిన వీడి యోలను సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ప్రజలను భ యభ్రాంతులకు గురి చేస్తూ, చ ట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పా ల్పడుతున్న షేక్ సలీం (30) ఏ క్రైంచి సలీం పై పిడి యాక్ట్ నమోదు చేసి అరెస్టు చేసి చం చల్ గూడా జైలుకు తరలించ డం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలి పారు. నిందితునిపై ఇదివరకే ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో పోలీస్ స్టేషన్ లో 8 కేసులలో ప్రధాన నిందితుడు గా ఉన్న విషయాన్ని గుర్తు చే శారు. ముఖ్యంగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో హత్య కేసు, రూరల్ పోలీస్ స్టేషన్ లో (6 కేసులు) మారణా యుధాలతో విన్యాసాలు చేస్తు ప్రజలను భయభ్రాంతులను గు రి చేస్తున్న కేసు, ఆటో డ్రైవర్ ని కిడ్నాప్ చేసి రూమ్ లో బం దించి బాధితుని బట్టలు విప్ప దీసి, మూకుమ్మడిగా దాడి చే సి వీడియోలు తీసి విచక్షణా రహితంగా కొట్టిన సందర్భంలో పలు కేసులు నమోదైన విష యాన్ని గుర్తు చేశారు. ము ఖ్యంగా సెటిల్మెంట్లు చేస్తూ ప్రజ లను భయభ్రాంతులకు గురి చే స్తూ వేధించిన సందర్భాలలో ఇతనిపై కేసు నమోదు అవ్వ డం జరిగిందన్నారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమాన మేనని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, తప్పు చేసి న వారిపై జిల్లా పోలీసు యం త్రాంగం కఠిన చర్యలతో పీడీ యాక్ట్ సైతం నమోదు చేయడా నికి వెనకాడ బోధని తెలిపారు. అదేవిధంగా వ్యవస్థీకృత నేరా లకు పాల్పడే వారిపై, రౌడీయి జం చేసే వారిపై గంజాయి స్మగ్ల ర్లు, అమ్మేవారిపై తగు చర్యల ను తీసుకుంటుందని తెలిపా రు. నిందితుడు షేక్ సలీం ఏ క్రైంచి సలీం 2019 సంవత్స రంలో హత్య కేసు 2025 సంవ త్సరం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఆమ్స్ యాక్ట్ కేసులు, రౌడీ యిజం కేసు నమోదు అయినా యని తెలిపారు. ప్రవర్తన మా ర్చుకొని రౌడీలు, వ్యవస్థీకృత నేరాలు చేసే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి పరిశీలించడం జరుగుతుందని,అదేవిధంగా నేరాలకు పాల్పడుతున్న వా రిపై పిడి యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతా యని హెచ్చరించారు. ఈ అరె స్ట లో ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్,రూరల్ ఎస్ఐ విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

# దళిత నేత అన్నాభావు సాటె 105వ జయంతి



**వాంకిడి, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** అంబేడ్కర్ వాది, దళిత ఉద్యమకారుడు, సాహిత వేత్త,కవి, అన్నాభావు సాటె 105వ జయంతిని శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఘనంగా నిర్వహించారు. భారత దేదానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర వచ్చిన ఇక్కడి ప్రజలకు బానిసత్వం నుంచి విముక్తి లభించలేదని, అంటరాని తనం దళితులను, శ్రామిక వర్గాల ప్రజలకు స్వచ్ఛ లభించ కుండ భారత దేశ బూర్జువా వర్గం అనిచేస్తుందని 16 ఆగస్టు 1947 రోజు బొంబాయిలో 20 వేల మంది కార్మికులతో మహా పద యాత్ర చేసిన నిజమైన ప్రజా స్వామ్య వాది నాయకులు కొనియాడారు. భారయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ పెద్ద చదువులు చదవక పోయిన ఆయన జీవిత కాలంలో 35 నవలలు,13 కథ సంకలనాలు, 1 ట్రావెలాగ్,3 నాటికలు,10 మరాఠీ పాటలు, 14 జానపద నాటకాలు, 12 వ్యాసాలను రాశారని అన్నారు.అన్నాభావు సాటె రచలన్నీ భారత శ్రామిక వర్గం జీవన విధానం, దోపిడికి గురైన వారి గురించి,అణగారిన వర్గాల వేతలను కళ్ళకు కట్టినట్లు వర్ణించి ప్రజలను చైతన్యవంతులుగా చేయడానికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్, సమాజ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, కార్యదర్శి రెంటెకే ప్రతాప్, సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం ప్రశాంత్,సిద్దార్థ యువజన సంఘం నాయకులు దుర్గం దీపక్ జైపాల్, మారుతి, రమేష్ జాడే,లడ్డు చునార్కర్, పెరుగు తుకుడు,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆర్‌బివిఆర్‌ఆర్ డైరెక్టర్ అభిలాష్ బిస్తు

శ్రీరాంపూర్ **బెల్లంపల్లి, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధి శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ఆర్ బి వి ఆర్ ఆర్ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ అడిషనల్ డీజీ సందర్శించడం జరిగింది.మొదటగా పోలీస్ స్టేషన్ చేరుకొన్న మేడమ్ ని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్ ఎస్సై సంతోష్ లు మేడం కి మొక్కలు అందజేసి స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ఏఆర్ మహిళా సాయిధ దళ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి రిసెప్షన్ డ్యూటీలు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో మాట్లాడి బాధితులు వచ్చినప్పుడు ఏ విధంగా వారిని రిసీవ్ చేసుకుంటున్నారు వారి సమస్యలు ఏ విధంగా తెలుసుకుంటున్నారు అని అడిగి తెలుసుకోవడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని రూమ్స్, లాకప్, విమెన్, మెన్ బ్యారక్ పరిసరాలను, వాష్ రూమ్స్ పరిశీలించారు, టెక్నికల్ రూం, సిసి కెమెరాలను పని తీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఎల్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదు పై సత్వరం స్పందించి సేవలు అందించాలని చెప్పారు.



పోలీస్ స్టేషన్ పరిసరాల శుభ్రత, వాతావరణం, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వసతుల పై సంతృప్తి వ్యక్తం చేశారు.వారి వెంట మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్, ఆర్ ఐ సంపత్ శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్, లక్ష్మి ప్రసన్న, ఉన్నారు.